సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

భక్త రామే గౌడ మరియు ఇతరులు

మరియు

కర్నాటక రాష్ట్రము మరి ఒకరు

జనవరి 24, 1997

(శ్రీ కె. రామస్వామి, శ్రీ జి.టి. నానవతి న్యాయమూర్తులు)

*సర్వీసు చట్టము:.*

*కర్నాటక పౌర సేవలు (సాధారణ నియామకాల) నియమాలు 1977:*

*8 నియమము – పదోన్నతి కొరకు ఆంక్షణ – నియమాన్ని వెనుకటి నుండి అమలు చేయుటకు నియమము – బకాయ పద్ద ఖాళీలు – పూరించుట గూర్చి మార్గదర్శకాలు నిర్ణయించబడలేదు – ఏవైతే పదోన్నతులు జరిగినవో, అని అన్నియు, మార్గదర్శకాలు పొందుపరచబడి, బకాయ పద్ద ఖాళీలను గూర్చి మార్గదర్శకాల ప్రకారము రూపొందించే వరకు , అవి అన్నియు వాటికి అనుగుణంగా చెల్లు బాటులో ఉంటాయి – రాష్ట్ర ప్రభుత్వము ఈ కార్యచరణ అంతయు మూడు మాసముల లోపల పూర్తి చేయవలసినదిగా నిర్దేశించడమైనది.*

B.S. Vadera Vs. Union of India AIR (1969) SC 118; Chief Secretary to Govt of AP Vs. U.J. Cornlins [AIR(1987) SC 1099; P.D. Agarwal Vs. State of UP [AIR(1987) SC 1676; Supreme Court Employees Association Vs. Union of India [AIR(1990) SC 334; RL. Bansal Vs. Union of India [AIR(1993) SC 978) VK Sood Vs. Secretary Civil Association [AIR(1993) 2285] పై ఆధారపడడం జరిగింది.

**పౌర అప్పీలేట్ న్యాయ పరిధి :** పౌర అప్పీలు నెం. 490-491 of 1997 etc.

కర్నాటక ప్రభుత్వ పరిపాలనా ధర్మాసనము , బెంగుళూరు వారు తమ A.No. 3727/92 and 822/1993 నందు 29-04-1994 నాడు వెలువరించిన తీర్పు నుండి.

**అప్పిలెంట్ల తరపున :**Ms. T. సుధా ; Ms. బీన గుప్త ; శ్రీ రమేశ్ సింగ్ మరియు శ్రీ D.K. గార్గ్

**ప్రతివాదుల తరపున** : శ్రీ V.N. గాన్పులే ; శ్రీ A.K. పండ ; శ్రీ R.P. వధ్యాని ; శ్రీ K.R. నాగరాజు మరియు న్యాయవాదుల ను ఆలకించుట జరిగింది.

**న్యాయస్థానము ఈ క్రింది ఆదేశాలు/ఉత్తరువు ప్రకటించింది.**

అనుమతి మంజూరు చేయబడి, ఇరువైపుల న్యాయవాదులను ఆలకించుట జరిగింది.

ఈ క్రింది అప్పీళ్ళు , కర్నాటక పరిపాలన ధర్మసనము 29-04-1994 నాడు దరఖాస్తు నెం. 372/82 మరియు వాటి సమూహము నందు ప్రకటించిన ఉత్తరువుల నుండి తలెత్తినాయి.

కర్నాటక ప్రభుత్వము రాజ్యాంగము యొక్క 309 అధికరణము యొక్క ఉపనిబంధన ద్వారా తనకు దాఖలు చేయబడిన అధికారములను వినియోగించి కర్నాటక పౌర సేవలు సాధారణ నియామకాము, నియమాలు, 1977 లోని 8వ నియమాన్ని సవరించిందన్న విషయం వాస్తవము. అది ఈ క్రింది విధంగా ఉంది.

> " 8. ఉద్యోగాల నియామకములలో కేటాయింపుల కొరకు ఏర్పాటు:
>
> 9 వ నియమము లో ఉప నిబంధన (3) కు లోబడి భారత రాజ్యాంగము యొక్క 16 ఆర్టికల్ నందలి ఉపనిబంధన (4) లో పేర్కొన్న విధంగా సాధ్యమయినంత వరకు అన్నీ ఉద్యోగ నియమకాలల్లో షెడ్యూలు కులాలు , షెడ్యూలు తెగల , వెనుకబడిన తెగలు మరియు వెనుకబడిన తరగతుల సభ్యులకు కేటాయింపులు ఉంచాలి"

దీని ఫలితంగా , రాజ్యాంగము నందలి ఆర్టికల్ 335 కు అనుగుణంగా మరియు ఆర్టికల్ 16 నందలి క్లాజు (4) నందు పేర్కొనిన విధంగా, ప్రభుత్వానికి పదోన్నతి ద్వారా నియామకాలు జరిపినప్పుడు షెడ్యూలు కులాలు , షెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతుల వారి కొరకు కేటాయింపులు

జరుపుటకు అధికారము ఇవ్వబడింది. 1-04-1992 నాటి మరి ఒకరు ఉత్తర్వు ద్వారా రెండవ నిబంధన ప్రవేశ పెట్టబడింది. అది ఈ విధంగా:-

> " ఏదైనా సేవ గురించి గాని ఉద్యోగము గురించి గాని , నియామక నియమాలల్లో ఏది ఏమయినప్పటికి కూడా , బకాయి ఖాళీలలో 27-04-1978 నుండి పదోన్నతులల్లో నిర్దిష్ట భాగము తప్పక నిర్ణయించవలసినదే."
>
> గమనిక: బ్యాక్ లాగ్ ఖాళీలు అంటే 1978 ఏప్రిల్ 27 నుంచి లెక్కించిన గ్రూప్-ఎ పోస్టుల్లో అత్యల్ప కేటగిరీ స్థాయి వరకు రోస్టర్ విధానంలో అందుబాటులో ఉన్న ఖాళీల సంఖ్య.

ఈ నిబంధన ప్రకారము , 27-04-1978 నుండి , బకాయ ఖాళీలతో సహా యూనా ఉద్యోగాలను షెడ్యూలు కులాలు , షెడ్యూలు తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల వారితో నింపుట కొరకు ఈ సూత్రాన్ని ప్రవేశ పెట్టింది. ఈ నియమాలన్నియు ధర్మాసనము ముందు సవాలు చేయబడ్డాయి. ధర్మాసనము మొదటి నిబంధనకు పూర్వపు తేదీ నుండి అమలు చేయుటకు వీలు లేదని తీర్మానించింది. ధర్మాసనము యొక్క ఈ అభిప్రాయము సమర్ధించడానికి

ఈ న్యాయస్థానము యొక్క రాజ్యాంగ ధర్మాసనము B.S. వడేరా Vs. భారత ప్రభుత్వము, యొక్క వాజ్యములో [AIR (1969) SC 118]లో ఆర్టికల్ 309 యొక్క నిబంధన ప్రకారము రూపొందించిన నియమాలు అన్నియు శాసన స్వభావము కలిగి ఉనందు వలన , అవి అన్నియు పునారావుత స్వభావమైనవిగా ఫలితాన్ని కల్పిస్తాయి . ఈ సూత్రమే ఎన్నో తీర్పులందు అనగా : Chief Secretary to Govt of AP Vs. U.J. Cornlins [AIR(1987) SC 1099; P.D. Agarwal Vs. State of UP [AIR(1987) SC 1676; Supreme Court Employees Association Vs. Union of India [AIR(1990) SC 334] ; RL. Bansal Vs. Union of India [AIR(1993) SC 978) ;V.K. Sood Vs. Secretary Civil Association [AIR(1993) 2285] ;

పునరుద్ధాటించబడింది. నియమాలు పూర్వ దినముల నుండి వర్తింప చేయబడరాదు అన్న ధర్మసనము యొక్క అభిప్రాయము దానిని వీక్షించిన ప్రధమ వీక్షణ లోనే అన్యాయంగా మరియు సమర్దించరానిదిగా కన్పిస్తున్నది. అడియునగాక , మార్గదర్శకాలు , నియమాలను అనుసరించుటకు వీలుగా లేనట్లయితే అవి అన్నియు లేనివిగా మరియు అసంబద్ధమైనవిగా నిరూపించబడి మరియు ఆ నియమము కొట్టి వేయబడింది. రెండవ విభాగము అధికారాతీతమైనది. ఈ అభిప్రాయము కూడా సరియైనది కాదు. ఒక నియమము యొక్క ఆచారణ రూపొందింప బడిన మార్గదర్శకాల పై అద్దరపడదు. బకాయ ఖాళీలు ఏ విధంగా పూరింపబడాలో , మార్గదర్శకాలలో రూపొందింప బడనందున ఆర్టికల్ 309 ప్రకారము మినహాయించబడిన అధికారము ధృష్ట్యా నియమము 8 యొక్క రెండవ అనుబంధము చెల్ల నేరానిదిగా ఉండదు. అంతగానైతే అది పనికి రానిదిగా ఉంటుంది. రాజ్యాంగము నందలి 16(4) ఆర్టికల్ ప్రకారము ప్రభుత్వము ఈ బకాయి ఖాళీలను ఈ విధంగా పూరించాలో అన్న విషయంలో మార్గదర్శకాలను రూపొందించాల్సి ఉంటుంది. వాస్తవానికి , జాబితా తయారు చేయడము కానీ , బకాయా ఖాళీలను గుర్తించడము కానీ , మరియు సాధారణ మరియు కేటాయింపులకు సంబంధించిన అధికారులను ఏ విధంగా నియమించాలి అన్న విషయంలో, కానీ ప్రభుత్వము ఏ విధమైన మార్గదర్శకాలను రూపొందించ లేదు. ఈ విషయాలు మొదటిసారిగా జవాబుగా వేసిన ప్రమాణ పత్రమునకు అనుబంధించిన సూచిలో , ధర్మాసనము ముందు తెలుపబడ్డాయి. ఈ పరిస్థితులలో ధర్మాసనము యొక్క అభిప్రాయము సరియైనది కాదు ప్రభుత్వము ఆర్టికల్ 16 (4) ప్రకారము కొన్ని మార్గదర్శకాలను రూపొందిస్తే తప్ప రెండవ మినహాయింపు ఉపయోగపడదు. ఈ పరిస్థితులలో ఇప్పటి వరకు చేయబడిన పదోన్నతులు , రూపొందించబడే మార్గదర్శకాలకు లోబడి , మరియు ఖాళీగా ఉన్న బకాయ ఉద్యోగాలను దృష్టిలో ఉంచుకొని, మరియు పదోన్నతి ఇవ్వబడిన , పదకొండు మంది అధికారులను , రెండవ మినహాయింపుతో పదోన్నతి ఇవ్వబడిన వారిని సర్దుబాటు చేయు వరకు కూడా చెల్లుబడిలో ఉంటాయి. ఇంతవరకు జరిగిన

అన్ని పదోన్నతులు కూడా పైన తెలుపబడిన సాధారణ మరియు నిరీక్షణ అభ్యర్థుల మధ్య వారికి సంబంధించిన తరగతులలో అంటే షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతుల మధ్య ఈ ధర్మాసనము చే రూపొందించబడే మార్గదర్శకాలను బట్టి సర్దు బాటు చేయునంత వరకు , అట్టి మార్గదర్శకాలకు లోబడి ఉంటాయి. ఈ ఆదేశాలు అందుకున్న తేదీ నుండి మూడు మాసములలోగా ప్రభుత్వము ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయవలసినదిగా ప్రవేశించడమైనది. పైన తెలిపినంత వరకు ఈ అప్పీళ్ళు అనుమతించబడినవి.

అప్పీళ్ళు అనుమతించబడినవి.

★★★